بِسْمِ اللّٰهِ الرَّحْمٰنِ الرَّحِيْمِ نَحْمَدُهٗ وَنُصَلِّی عَلٰی رَسُوْلِهِ الْكَرِيْمِ وَعَلٰی عَبْدِهِ الْمَسِيْحِ الْمَوْعُوْدِ

# Summary of Friday Sermon Huzur-e-Anwar 17.04.2015 (Telugu)

**నియమముల ప్రకారము దుఆలు చేసినచో అవి జాతుల దిశను మార్చును. భూమ్యాకాశములను మార్చగల ఆయుధము దుఆ. సంపూర్ణ విశ్వాసము అందిన తర్వాత దేవుని వైపున మానవునికి లభించే సంకల్ప శక్తి, మానవుని సంకల్ప శక్తి మధ్య తూర్పు పడమరంత దూరము గలదు.**

*హజ్రత్ అమీరుల్ మొమినీన్ ఖలీఫతుల్ మసీహుల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తాలా బినస్రిహిల్ అజీజ్ 17.04.2015 తేదీన మస్జిద్ బైతుల్ ఫుతూహ్ - లండన్‌లో ప్రసంగించిన ఖుత్బా జుమా సారాంశము*

తషహ్హుద్, తఅవ్వుజ్, తస్మియ, సూర ఫాతిహా పఠనానంతరం హుజూరె అన్వర్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ ఇట్లనిరి.

దుఆ ద్వారా ఎలా గొప్ప గొప్ప కార్యములను చేయవచ్చునో తెలుపుచు హజ్రత్ ముస్లిహ్ మౌవూద్ రజియల్లాహు అన్హు దుఆ ప్రాముఖ్యత గురించి ఇట్లనిరి. దీనిని ప్రస్తావించుచు దృష్టి విద్య అనగా మిస్మరిజమ్ గురించి కూడ తెలిపినారు. మిస్మరిజమ్ చేయుటలో నిపుణులైన వ్యక్తులు ఈ విద్య ద్వారా ప్రజలలో మార్పులు సృష్టించగలరు. కాని అవి తాత్కాలిక, వ్యక్తిగతముగా యుండును. విప్లవాత్మక ప్రయోజనములు అందించే విధముగా కూడ యుండవు. వాస్తవానికి నియమముల ప్రకారము దుఆలు చేసినచో అవి జాతుల దిశను మార్చును. ఈ వివరములో వారు హజ్రత్ సూఫి అహ్మద్ జాన్ గారి గురించి హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఒక సంఘటన ప్రస్తావించిరి. హజ్రత్ ముస్లిహ్ మౌవూద్ (రజి) పదములలో దీనిని వివరముగా తెలిపెదను. దృష్టి విద్య అనగా ఇతరులపై ప్రభావము వేయుటకు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఏ స్థాయి ఇచ్చినారో తెలియును. హజ్రత్ ముస్లిహ్ మౌవూద్ (రజి) ఇట్లనిరి. దృష్టి విద్య ఏమిటి ? కొన్ని ఆటల పేరు. కాని భూమ్యాకాశములను మార్చగల ఆయుధము దుఆ. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఇంకా ప్రకటన చేయక కేవలము బరాహీనె అహ్మదియ్య వ్రాసి యుండిరి. మతాచారులు, విద్యావంతులలో ఎంతో పేరు ప్రతిష్టలు పొందిరి. సూఫి అహ్మద్ జాన్ గారు ఆ కాలపు గొప్ప దైవ ప్రియులలో యుండిరి. వారు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం కరపత్రము చదివినప్పుడు వారితో ఉత్తర ప్రత్యుత్తరము మొదలు పెట్టిరి. ఎప్పుడైనా లుధ్యానా వచ్చినచో నాకు ముందుగానే తెలుపగలరని తన కోరికను వెల్లడించిరి. దైవికముగా ఆ రోజులలోనే లుధ్యానా ప్రయాణించే అవకాశము హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాంనకు లభించెను. సూఫి అహ్మద్ జాన్ గారు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం నకు విందు ఏర్పాటు చేసిరి. విందు తర్వాత హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం వారి గృహము నుండి తిరిగి వచ్చుచుండిరి. సూఫి అహ్మద్ జాన్ గారు కూడ వెంట వచ్చిరి. మార్గములో సూఫి అహ్మద్ జాన్ గారు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాంతో ఇట్లు వేడుకొనిరి. నేను ఇన్ని సంవత్సరములు రత్తర్ ఛత్తర్ వారితో సేవలు పొందినాను. అనంతరం నాకు అక్కడి నుండి ఎంత శక్తి లభించినదనగా ఒక వేళ నేను నా వెనుక వచ్చుచున్న వ్యక్తిపై దృష్టి పెట్టినచో అతడు

పడిపోయి అలమటించును. అనగా మిస్మరిజమ్ చేసి. హ(జత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఇది విని నిలబడి కర్రతో భూమిని పొడవడం మొదలు పెట్టి, ఇట్లనిరి. సూఫి గారు! అతడు పడిపోయినచో మీకే లాభము కలుగును, అతడికే ప్రయోజనము లభించును ? ఆ సూఫి గారు దైవభీతి గలవారై యుండిరి. అల్లాహ్ వారికి దూరదృష్టి కలిగించి యుండెను. కనుక ఈ విషయము వినగానే వారు దీర్ఘాలోచనలో పడి, నేటి నుండి నేనీ విద్యను వీడుచున్నాను, ఇది ప్రాపంచిక విషయము, ధార్మిక విషయము కాదని నాకు తెలిసినదని అనిరి. హ(జత్ ముస్లిహ్ మౌవూద్ (రజి) ఇట్లనిరి. వారికి అల్లాహ్ దూరదృష్టి ప్రసాదించెనని నేనన్నాను. ఇందుకు మన వద్ద ఒక ఆశ్చర్యకర సాక్ష్యము గలదు. అదేమనగా హ(జత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం బరాహీనె అహ్మదియ్య రచించగానే వీరు మసీహ్ మౌవూద్ అవుతారని వారు అర్థము చేసుకొనిరి. వాస్తవానికి తాను ఏదేని ప్రకటన చేయుదుననే విషయము హ(జత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాంనకు కూడ తెలిసి లేకుండెను. ఆ రోజులలోనే హ(జత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాంనకు ఒక ఉత్తరములో వారీ పంక్తి వ్రాసి పంపిరి. ఈ పంక్తిని ఇంతకు ముందు కూడ నేను ప్రస్తావించినాను.

ہم مریضوں کی ہے تمہی پہ نگاہ　　تم مسیحا بنو خدا کیلئے

(అనగా మా వంటి రోగులకు మీరే ఆశాకిరణం. మీరు అల్లాహ్ పేరున మా కొరకు మసీహా( వైద్యులు) కాగలరు.) హ(జత్ ముస్లిహ్ మౌవూద్ (రజి) ఇట్లనిరి. వారు సత్యస్వప్నములు చూసేవారని, ఈ వ్యక్తి మసీహ్ మౌవూద్ అగునని అల్లాహ్ వారికి తెలిపినట్లు ఈ విషయముతో స్పష్టమగును. వారు హ(జత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ప్రకటన కంటే ముందే మృతిచెందిరి. కాని తమ సంతానమును వారిట్లు ఆదేశించిరి. మిర్జా గారు ప్రకటన చేయుదురు. వారిని విశ్వసించుటలో మీరు ఆలస్యము చేయకూడదు. వారి గురించి మరింత పరిచయమేమనగా హ(జత్ ఖలీఫతుల్ మసీహుల్ అవ్వల్ (రజి) వివాహము వారి ఇంట్లో అయినట్లు హ(జత్ ముస్లిహ్ మౌవూద్ వ్రాసిరి. ఖలీఫతుల్ మసీహుల్ అవ్వల్ (రజి) వారి అల్లుడు.

మిస్మరిజమ్ గురించి మరో సంఘటన హ(జత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం సమావేశములో జరిగినది. అల్లాహ్ ఏ విధముగా తన అవతారునిపై మిస్మరిజమ్ చేయువాడిని అసఫలము, అపజయమునకు గురి చేసెనో హ(జత్ ముస్లిహ్ మౌవూద్ (రజి) ఇట్లు తెలిపిరి. హ(జత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఒక సారి మస్జిద్ ముబారక్‌లో ఉపస్థితులై యుండగా లాహోర్‌లోని ఒక కార్యాలయములో అకౌంటెంట్‌గా విధులు నిర్వహించే మిస్మరిజమ్‌లో నుపుణుడైన ఒక వ్యక్తి మిర్జా గారిపై నేను మిస్మరిజమ్ చేయుదును, (నవూజుబిల్లాహ్) వారు సమావేశములో నృత్యం చేయుదురు, తద్వారా వారికి అవమానము జరుగునను ఉద్ధేశముతో ఒక వివాహ బృందంతో ఖాదియాన్‌కు వచ్చెను. స్వయముగా అతడిట్లు తెలిపెను. మిర్జా గారిపై మిస్మరిజమ్ చేసి వారిని ప్రభావితము చేయుదునని నేను సంకల్పించితిని. వారు సమావేశములో ఉపస్థితులై యుండగా వారిపై దృష్టి వేసి వారి అనుచరుల ముందు వారికి అవమానము జరిగేలా చేయగలను. కనుక ఒక వివాహ సందర్భమున నేను ఖాదియాన్ పోయినాను. సమావేశము జరుగుచుండెను. నేను ద్వారము వద్ద కూర్చొని మిర్జా గారిపై దృష్టి వేయడం ప్రారంభించినాను. వారు (హ(జత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం) కొన్ని ఉపదేశములు చేయుచుండిరి. నేను దృష్టి వేయగా ఎలాంటి ప్రభావము పడలేదు. వారి సంకల్ప శక్తి కొంత గట్టిగా యున్నదని నేను మరింత శ్రద్ధతో దృష్టి వేయడం ప్రారంభించినాను. అయినను ఎలాంటి ప్రభావము పడలేదు. వారు అటులనే మాటలలో నిమగ్నమై యుండిరి. వారి సంకల్ప శక్తి మరంత దృఢముగా యున్నదని నేను భావించి నాకు తెలిసిన పూర్తి

విద్యుత్ పాటు దృష్టి వేయడం మొదలు పెట్టినాను. నేను నా శక్తిని మొత్తం వినియోగించినాను. అప్పుడు ఒక పులి నా ముందు నిలబడి నాపై దాడి చేయదలచినట్లు నేను చూచితిని. పులిని చూచి నేను భయపడి నా పాదరక్షములు తీసుకొని అక్కడి నుండి పరుగెత్తినాను. నేను ద్వారము వద్దకు చేరుకోగా ఈ వ్యక్తి ఎవరో చూడగలరని మిర్జా గారు తమ అనుచరులతో అనిరి. కనుక ఒక వ్యక్తి నా వెనుక మెట్లు దిగి వచ్చి మస్జిద్ సమీపమున యున్న కూడలి వద్ద నన్ను పట్టకొనెను. అప్పుడు నేను చాలా భయాందోళనలో యుంటిని కనుక నన్ను పట్టుకున్న వ్యక్తితో నేనిట్లంటిని. ప్రస్తుతము నన్ను విడిచిపెట్టుము. నా మెదడు పనిచేయడం లేదు. తర్వాత నేను పూర్తి సంఘటన మిర్జా గారికి వ్రాసి పంపుదును. కనుక అతన్ని విడిచిపెట్టబడెను. తర్వాత అతడు ఈ పూర్తి సంఘటనను మిర్జా గారికి వ్రాయుచు ఇట్లనెను. నాతో పొరపాటు జరిగినది. నేను మీ స్థాయిని గుర్తు పట్టలేదు. కనుక మీరు నన్ను క్షమించగలరు.

సంపూర్ణ విశ్వాసము అందిన తర్వాత దేవుని వైపున మానవునికి లభించే సంకల్ప శక్తి, మానవుని సంకల్ప శక్తి మధ్య తూర్పు పడమరంత దూరము యుండును. జాతి అభివృద్ధి కొరకు ఏమేమి అవసరమో, ధార్మిక విషయములలో హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాంనకు ఎంత పౌరుషము గలదో, ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం స్థానమెంత యుండెనో తెలుపుచు హజ్రత్ ముస్లిహ్ మౌవూద్ (రజి) ఇట్లనిరి.

సర్వ సత్యములను తమలో ఇమిడింపజేసుకునుట జాతి అభివృద్ధి కొరకు అనివార్యము. మసీహ్ మరణమును మాత్రమే విశ్వసించడం సరిపోదు. మసీహ్ మరణమును నమ్మవలసిన అవసరమేమున్నది ? మసీహ్ సజీవము వలన మాకు కలిగే ఇబ్బంది ఏమనగా మసీహ్ సజీవ విశ్వాసము వలన హజ్రత్ ఈసాకు హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లంపై ప్రత్యేకత ఋజువగను. వాస్తవానికి ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం స్థాయి గల ప్రవక్త గతములో రాలేదు, రాడు కూడ. మసీహ్ సజీవ విశ్వాసముతో సర్వ ప్రపంచమును నిజమైన రీతిలో సంస్కరించిన ముహమ్మద్ రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంపై మసీహ్‌కి ప్రాధాన్యత నిరూపితమగును. ఇది ఇస్లాం విశ్వాసాలకు విరుద్ధమైనది.

మసీహ్ జీవిత విశ్వాసము మనకు మరో విధముగా ఇబ్బంది కలిగించును. దీనితో దైవ ఏకత్వములో తేడా ఏర్పడును. ఈ రెండు విషయముల వల్లనే మసీహ్ మరణ విషయముపై మేము గట్టిగా వ్యవహరించ వలసి వచ్చును. ఈ విషయములు లేనిచో మసీహ్ ఆకాశమున యున్నను, భూమిపై యున్నను మాకేమి సంబంధము. కాని వారు ఆకాశమున యున్నందున ముహమ్మద్ రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం, ఇస్లాం అవమానమునకు కారణమగును. ఇది దైవ ఏకత్వమునకు విరుద్ధమైనది. కనుక మేము ఈ విశ్వాసమును ఎలా భరించగలము. మసీహ్ మరణ విషయమును ప్రస్తావించినప్పుడు ఉత్సాహముతో వణుకుచుండగా మేము హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాంను చూచినాము. వారి ధ్వనిలో వైభవముండేది, వారు మసీహ్ జీవిత విశ్వాసమును ముక్కలు ముక్కలు చేయుచున్నట్లు కనిపించును. అప్పుడు వారి స్థితి పూర్తిగా మారిపోయేది. వారు ఉపన్యాసము చేయునప్పుడు వారి ధ్వనిలో ఒక ప్రత్యేక ఉత్సాహము కనిపించేది. హజ్రత్ ముహమ్మద్ రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం సింహాసనముపై మసీహ్ కూర్చున్నట్లు, వారి గౌరవము, మర్యాదను అతడు లాక్కున్నట్లు, అతని నుండి ముహమ్మద్ రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం సింహాసనమును తిరిగి తీసుకోదలచి నట్లు కనిపించేది. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం పౌరుషము ఈ విధముగా యుండెను.

ఒకరిని అల్లాహ్ ఉన్నత స్థాయికి చేర్చినప్పుడు అల్లాహ్ వారికి ఏ విధముగా మార్గదర్శనము చేయునో, ప్రజల అంతర్గత స్థితిని వారికి ఎలా సూచించునో వివరించుచు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఇట్లనిరి. దీని గురించి హజ్రత్ ముస్లిహ్ మౌవూద్ (రజి) ఇట్లనిరి. ఒక వ్యక్తిని అల్లాహ్ తాలా స్వయముగా ఉన్నత స్థాయిలో నిలిపినప్పుడు అల్లాహ్ తాలా తరపున స్వచ్ఛందంగా మార్గదర్శనము లభించుచు పోవును. అతనికి రహస్య ఆదేశములందును. దానిని మనము దైవవాణి అనలేము, అటులని దైవవాణితో విడదీయలేము కూడ. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఇట్లనిరి. అనేక మంది నా వద్దకు వచ్చినప్పుడు వారి నుండి కిరణాలు వెలువడినట్లు నాకు తెలియును. వాటి ద్వారా వారిలో ఈ ఈ విశిష్టతలు, లోపములున్నవని నాకు తెలిసిపోవును. కాని వారికి ఈ లోపములు తెలిపే అనుమతి యుండదు. మానవుడు స్వయముగా తన స్వభావమును భహిర్గత పరచనంత వరకు అల్లాహ్ తన పద్ధతి మేరకు అతన్ని నేరస్తుడిగా నిర్ణయించడు. కనుక ఈ పద్ధతి ప్రకారము ఒకరి లోపమును వారు స్వయముగా బహిర్గతం చేయనంత వరకు సందేశహరులు, వారి ఉత్తరాధికారులు కూడ బహిర్గతపరచరు. క్రీ.శ. 1904లో హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం లాహోర్ వెళ్లిరి. అక్కడ ఒక సభలో వారు ఉపన్యాసము చేసిరి. ఒక అహ్మదియేతర మిత్రుడు న్యాయవాది అయిన షేఖ్ రహ్మతుల్లాహ్ గారు కూడ ఆ మహోత్సవములో పాల్గొనిరి. వారిట్లనిరి. ఉపన్యాసము మధ్యలో నేనిట్లు చూచినాను. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం తల నుండి ఒక కాంతి స్థంబము వెలువడి ఆకాశమునకు పోవుచుండెను. అప్పుడు నాతో మరో మిత్రుడు కూడ కూర్చొనియుండిరి. అతనితో చూడుము అదేమిటో అని నేనంటిని. అతడు వెంటనే చూచి అది కాంతి స్థంబము, హజ్రత్ మిర్జా గారి తల నుండి ఆకాశము వరకు చేరినదని అనెను. ఈ దృశ్యము షేఖ్ రహ్మతుల్లాహ్ గారిపై ఎంత ప్రభావము చూపెననగా వారు అదే రోజు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం బైఅత్ చేసిరి.

ఇటువంటి సంకేతములను దర్శించి ప్రజలు విశ్వాసమును పొందిరి. ఇవే సంకేతములకు వివిధ స్థితులు గలవు. అల్లాహ్ వాటిని ఇప్పటికి ప్రజలపై బహిర్గతపరచుచున్నాడు. నేను గత జుమా కంటే ముందు ఖుత్బాలో కొన్ని జాతా సంఘటనలను ప్రస్తావించినాను.

హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం సమావేశపు ఒక సంఘటనను తెలుపుచు హజ్రత్ ముస్లిహ్ మౌవూద్ (రజి) ఇట్లనిరి. నాకింకా గుర్తున్నది. ఒక మిత్రుడు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం సేవలో నా సోదరి వద్దకు జిన్నాతులు వచ్చుచున్నావని వ్రాసెను. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం వారికిట్లు వ్రాసిరి. మీరు జిన్నాతులకు ఈ సందేశమందించగలరు. ఒక స్త్రీని ఎందుకు ఇబ్బంది పెడుచున్నారు ? ఇబ్బంది పెట్టదలచినచో మౌల్వీ ముహమ్మద్ హుసేన్ బటాల్వీ లేదా మౌల్వీ సనావుల్లాహ్ గారిని ఇబ్బంది పెట్టుము. ఒక నిరుపేద స్త్రీని ఇబ్బంది పెట్టడంతో ప్రయోజనమేమిటి.

హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం సంకేతములు, మహిమల గురించి హజ్రత్ ముస్లిహ్ మౌవూద్ (రజి) తెలిపిన పలు విషయములను ప్రస్తావింతును.

ఉదా॥ నేను ఒక వ్యక్తి అబ్దుల్ కరీం గారి సంఘటన తెలిపెదను. వారు ఖాదియాన్ పాఠశాలలో విద్యాభ్యాసం చేసేవారు. వారిని అనుకోకుండా పిచ్చి కుక్క కరిచెను. కనుక వారిని చికిత్స కొరకు కసోలి పంపబడెను. బాహ్యముగా వారి చికిత్స విజయవంతమైనది. తిరిగి వచ్చిన కొన్ని రోజుల తర్వాత వారి వ్యాధి తిరగబడెను. ఏదైనా చికిత్స చెప్పగలరని మరల కసోలికి టెలిగ్రామ్ (తంతివార్త) పంపబడెను. అక్కడి నుండి

Nothing can be done for Abdulkarim అనగా విచారము! అబ్దుల్ కరీం కొరకు ఇప్పుడేమి చేయలేమని సమాధానము వచ్చెను. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాంనకు వ్యాధి గురించి తెలుపబడెను. వారు వారి చికిత్స కొరకు ప్రత్యేకముగా దుఆ చేసిరి. ఫలితముగా వ్యాధి తిరగబడిన తర్వాత కూడ అల్లాహ్ వారికి స్వస్థత కల్పించెను. ఈ ప్రకృతి చట్టముపైన స్వస్థత శక్తిగల ఒక సర్వాధికార ఉనికి యున్నట్లు ఋజువగును.

మరో సంఘటన ఇట్లు తెలిపిరి. ఒక సారి అమెరికా నుండి ఇద్దరు స్త్రీలు ఒక పురుషుడు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం వద్దకు వచ్చిరి. ఒక పరుషుడు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాంతో వారి ప్రకటన గురించి చర్చించెను. సంభాషణ మధ్యలో హజ్రత్ మసీహ్ నాస్రీ ప్రస్తావన వచ్చెను. వారు దేవుడని అతడనెను. వారు దేవుడనుటకు మీ దగ్గర ఏ సాక్ష్యము గలదని హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం అనిరి. వారు మహిమలు చూపిరని అతడనెను. మహిమలైనచో మేము కూడ మహిమలు చూపెదమని వారనిరి. నాకు ఏదేని మహిమ చూపగలరని అతడనెను. నీవు స్వయముగా నా మహిమ అని వారనిరి. ఇది విని అతడు ఆశ్చర్యపడి నేనెట్లు మహిమ అని అనెను. వారిట్లనిరి. ఖాదియాన్ ఎవరికి తెలియని ఒక చిన్న కుగ్రామము. చిన్న చిన్న తిను వస్తువులు కూడ ఇక్కడ లభించేవి కావు. తుదకు ఒక్క రూపాయి పిండి కూడ ఇక్కడ దొరికేది కాదు. పిండి అవసరమున్నచో గోధుమలు తీసుకొని పట్టించవలసిన అవరముండెను. నేను నీ పేరును ఖ్యాతి చెందేటట్లు చేయుదును, నీకు ప్రతిష్ట అందింతును, నలువైపుల నుండి ప్రజలు నీ వద్దకు వత్తురు, వారి విశ్రాంతి, సౌలభ్య సామాగ్రి ఇక్కడికే చేరును. يَأْتُونَ مِنْ كُلِّ فَجٍّ عَمِيقٍ అన్ని రకాల, అన్ని దేశాల ప్రజలు నీ వద్దకు వత్తురు, يَأْتِيكَ مِنْ كُلِّ فَجٍّ عَمِيقٍ ఎంత అధికముగా వత్తురనగా వారు వచ్చే దారులలో బొందలు ఏర్పడునని అప్పుడు అల్లాహ్ నాకు వార్తనందించెను. దారులలో ఎంత బొందలు పడినవో మీరిప్పుడు చూడగలరు. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం ఇట్లనిరి. నా సత్యమునకు లక్షలాది సంకేతములు చూబడెను. కాని నేను చెప్పునదేమనగా అనన్య సంఖ్యలో సంకేతములు చూపబడినవి. ఇన్ని దైవవాణీలు మిర్జాగారికి అందనందున ఇన్ని సంకేతములు ఎట్లగునని అనేక అవివేకులందురు. కాని ఎవరి కొరకు ? వివేకము గల వారికే ఈ సంకేతములు చూపబడినవి.

నేడు ఖాదియాన్ అభివృద్ధి ఇందుకు సాక్ష్యము. ఖాదియాన్ హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం నగరమని నేడు కూడ ప్రజలు అక్కడికి పోవుదురు. ఇతర నగరముల వలె అది కూడ ఒక నగరము, జనావాసము పెరుగుచున్నది, ప్రగతి సాధించుచున్నది, వ్యాపించుచున్నదని పోవడం లేదు. అక్కడి వ్యాపారులు నేడు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ప్రారంభించిన సభ జరుగును, తద్వారా వ్యాపారము మెరుగుపడునని ఆశతో నేడు కూడ యుందురు. ఆ నగరములో నేడు కూడ ఇతరుల వ్యాపారము హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం వలన ఆర్థికంగా అభివృద్ధి చెందుచున్నది. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ప్రకటన చేసినందున ప్రజలు వారి వద్దకు వచ్చిరి. కనుక వీరు కూడ లబ్ది పొందిరి. لا يشقى جليسهم అనుసారము వీరికి కూడ శుభము లభించినది. ఇవన్ని వారి సత్య నిదర్శనములు. హజ్రత్ ముస్లిహ్ మౌవూద్ (రజి) ఇట్లనిరి. నాకింకా గుర్తున్నది. ఒక మౌల్వీ హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం వద్దకు వచ్చి ఇట్లనెను. నేను మీ తరపున ఒక సంకేతము చూడుడుటకు వచ్చినాను. వారు హాస్యించి ఇట్లనిరి. బాబు! నీవు నా పుస్తకము 'హఖీఖతుల్ వహీ' చూడుము. అల్లాహ్ నన్ను బలపరచుచు ఎన్ని సంకేతములు చూపినాడో తెలియును. నీవు వాటితో ఎంత వరకు

ప్రయోజనము పొందినావని మరో సంకేతము చూడుటకు వచ్చినావు.

ఆ వ్యక్తి రెండు నిమిషములు లేదా ఐదు నిమిషములలో పూర్తి అయ్యే రెండు, మూడు బవిష్యవాణీలను ప్రవేశపెట్టినచో రెండు సంవత్సరముల లేదా రెండు వందల సంవత్సరముల భవిష్యవాణిని కూడ మనము విశ్వసించేవారము. ఎందుకనగా రెండు, మూడు లేదా నాలుగైదు నిమిషములలో పూర్తి అగు భవిష్యవాణీలను మనము చూచినప్పుడు సుదీర్ఘ సమయములో పూర్తి అగు భవిష్యవాణి కూడ పూర్తి అగునని మనము అనవచ్చును. కాని ఇటువంటి భవిష్యవాణి చూపనిదే సుదీర్ఘ కాలములో పూర్తి అగు భవిష్యవాణి చేసినచో ఇది వివేకమునకు విరుద్ధమని మనము భావించెదము. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం భవిష్యవాణీలు వారి జీవితములోనే పూర్తి అయినవి. నేటి వరకు అగుచున్నవి. నేను చెప్పినట్లు జమాఅత్ దిన దినాభివృద్ధి ఇందుకు నిదర్శనము, సాక్ష్యము.

ఏ విధముగా ఈ భవిష్యవాణీలు పూర్తి అగుచున్నవో కనిపించని వారికి కూడ అల్లాహ్ సత్య చూపు ప్రసాదించుగాక!. అల్లాహ్ మనందరిని కూడ అనుక్షణం విశ్వాసములో దృఢపరచుగాక! (ఆమీన్)

✡ ✡ ✡

*Summarised by: Majlis Ansarullah Bharat*
*Translated By Hafiz Syed Rasool Niyaz For Telugu Desk*
*From: Nazarath Nashr-O-Isha'ath, Qadian, Distt:Gurdaspur, Pin:143516, Punjab*

**సయ్యిద్నా హుజూరె అన్వర్ ఆమోదముతో మజ్లిస్ అన్సారుల్లాహ్ భారత్ 25 జూలై 2015 నుండి 15 అక్టోబర్ 2015 వరకు డైమండ్ జూబ్లి (వజ్రోత్సవము) జరుపుకుంటున్నది.**